13714

The Telugu Zenana Magazine Series: No. 3.

# MANINISATAKAM.

# మానినీశతకము

స్త్రీనీతిబోధినియగు నీగ్రంథము

పాఠశాలలలోఁజదువు బాలికలకును,

స్త్రీలకును మిగుల నుపయోగముగ నుండునటుల,

బెజవాడ చర్చిమిషన్ హైస్కూలులో

నాంధ్రపండితుఁడగు,

జానపాటి కామశాస్త్రిచే

రచింపఁబడినది.

(REPRINTED FROM THE TELUGU ZENANA MAGAZINE)

**The Vani Press, Bezvada.**

**1896**

వెల ౧ అణా. అంచెకూలితో అణా ఆరుపైసలు

దన్నికిటి తాపము ...ంగొనుమిట్లు మానినీ॥

శ్రీ

# మానినీశతకము.

(కృతిపతి.)

శ్రీనిలయునకమలాత్మజ
కానతజనకల్పకునకునంచితభక్తిన్
శ్రీసీతబోధించగ
గానుకగానిచ్చి ముక్తి గాంచగగోర్తున్॥

## —* గ్రంథారంభసమర్థనము. *—

౨. శకటరేఫమునకుసతియానువర్తుల। రేఫమనుచువ్రాయలేదునేను।
యతులఁబ్రాసలందునక్కడక్కడఁ। బూర్వకవులెవ్రాయఁబూనినారు॥

3. కయితమఁజెప్పవాఁడననుగర్వముచేఁదలపెట్టలేదునా। పయిఁబ
యిఁజేసిలోపములుపద్యములన్సవరించిదిద్దిశ్రీ । దయితుఁడొసంగినట్టిమతిదా
ర్ఢ్యమువీనికినింతేయుంచులో । సయిఁపుమహానుభావులనుసన్నుతిసేయుదునా
త్మనిచ్చలున్॥

౪. కొందఱుప్రాజ్ఞులౌజనులుకూడదటంచునునాదుకబ్బమున్। నింద
మొనర్చినన్వసువనిశ్చయమేకడనెప్పడైననా । చందమువారలుందురదెచాలు
నువారలుసంతసించిరే । నందఱికింపుగాఁబలుకునాతఁడులేఁడొకఁడైనభూ
మిలోన్॥

## —* ఈశ్వరస్తుతి. *—

౧. శ్రీమహితాత్మధామ,యతిచిత్రజగద్రచనాదికార్యద। క్షామిత
ధామ,శాశ్వతసుఖాస్పదముక్తికరప్రసిద్ధవి। వ్యామృతనామ,యోగిసనకాది
సమాచరితప్రణామ,ని । స్సీమ,దయాబ్ధిబోధివుమనిచేర్పుముబ్రహ్మమునాత్మ
మానినీ॥

౨. సన్మునిసేవితున్బరమసాధులపాలిటికల్పసాలమున్ । జిన్మయు
నాదిపూరుషునిశ్రీకరునచ్యుతునిత్యునవ్యయున్। దన్మయతన్మదిన్నిలిపితాపము
లెల్లనుబాయుదోలియీ।జన్మకృతార్థమైవెలయుజాడఁగనుంగొనుమిట్లుమానినీ॥

౩. నర్తకుఁడెన్ని వేషములు నాటకమందు ధరించి యాడినన్ । గుర్తెరుఁ
గంగలేక యనుకోముతనన్మతిలాఁతివాని గాఁ। గర్తగనున్న యీశ్వరుఁడు గానని వా
నికనేకరీతులన్ । వర్తిలినన్వికారములు వానికి లేవని యెంచు మానినీ॥

౪. ఎంతగ నబ్బినన్ గలిమి, యెంతొ సహాయము సేయునట్టి కం। చంతటి
బల్మి మున్నఁ, దనకప్పరమేశ్వరునాజ్ఞ దప్పనా। వంతయు నుండబోదుసుమి, యం
తయు నాశిలుఁ గానసిచ్చులన్ । మంతనమందు నాతనిని మానక ప్రార్థన సేయు
మానినీ॥

## —✻ ఆత్మస్వతంత్రము. ✻—

౫. కానిది కానె కాదు పని కాఁగల దెప్పుడు కాక మానదన్ । చూని, యదు
దృష్టమే గతిగ నుండగరాదు ప్రయత్నమేది, విజ్ఞానము నిచ్చి కావలయు సాధనసం
పదనిచ్చి యెందుకున్ । గానిది గాఁగ నీశ్వరుఁడు కానక చేయునె తాన మానినీ॥

౬. ఏపనికైన దైవమని యీశ్వరుఁడిచ్చిన శక్తిలోన దా। లోపము గాఁ జేసె
నేని భువిలోపల నాపని గాదు, గాలిలో । ఏపసు వెట్టి సమహామ జేస్తుఁడు మాపుమ
సంగ నాతడున్। గాపుగనుండి దీపమును గాచు నెసల్లక యుండ మానినీ॥

## —✻ ధర్మతత్త్వము. ✻—

౭. ధర్మమటన్న ద్రవ్యముల దానము సేయుటె కాదు చేతలన్ । ధర్మ
మనంగ గూడదవి ధర్మగుణమ్ముల దెల్పు నోకలాపకన్ । మర్మముతోడఁ గస్పటము
మానస వృత్తిఁ గనంగ రాదుగా । నిర్మలమైన ధర్మమన నీతి యెచిత్తమునందు
మానినీ॥

౮. శతవిధ మంత్ర తంత్రముల చాతురికన్న సుదీర్ఘ యాత్రలం । చితము
గఁ జేసి దేహము గృశింపఁగఁ జేయుటకన్న కీర్తికై । వ్రతములొనర్చి ప్రేమ ఋణ
బాధలఁ గుందుటకంటె నాత్మస । ద్గతిఁగన ధర్మమార్గము నుదప్పక నిల్చుట లెస్స
మానినీ॥

౯. తానుభుజించి దీనునకు దానముఁ జేసిన దేధనమ్మనన్। దానుభుజిం
పక ర్థులకు దానము చేయని దింధనమ్మగున్ । దానుమనుష్యభావమును దాల్చిన
దానికి దేఫలమ్ముగాఁ। బూని పరోపకారముల బుద్ధి నిజొన్పుట లెస్స మానినీ॥

౧౦. ఆకలిగొన్నవాఁడలసి యన్నము నిన్నుడుగంగ వానిదా। యాఁకలి
నీవి గాఁదలఁచి యాదటఁ బెట్టుము వానికన్నమున్। బాకముఁ జేయు [illegible]

పతిశక్తతయుండెనేనియు । లోకముధర్మమున్నపర లోకముబంధువుగాదె మానినీ॥

—※ పతిభక్తి. ※—

౧౧. అండజయానకున్మగనికన్నహితుండగువాఁడు లేఁడుభూ। మండలమందుఁగష్టములుమాటికివచ్చినవచ్చుగాక తా । రెండవదైవమంచెదను దేసిదలంచుచువడ్లతోడఁద। బ్బెండెడిరీతినుండవలెనెప్పుడుపాయకవానిమానినీ॥

౧౨. కట్టడితల్లిదండ్రులొకకంటకునింబతిఁజేయనాతఁడుఁ । గొట్టినదిట్టినన్విసికికూడదుబాయఁగవానిముండ్లపై। జెట్టుకునన్ లతల్ తమకుఁజెంగటఁబోషకులల్లుపెట్టుచున్। గట్టిగదానినల్లుకొనికన్నులకింపగుఁగాదెమానినీ॥

౧౩. అసురుసురైబయల్దిరిగియాకటిపెల్లునభర్తయింటికిన్। వెసఁజనుదేరనాతనికివేసటదీరుసపర్యలిచ్చి తా । పసలెమెలంగుచున్ గడుసువాదములాడకనిచ్చిపిస్సటన్। సిసువులముద్దుఁబలుకులను జెప్పుచుఁజేతికినిమ్ముమానినీ॥

౧౪. నిండినసొమ్ముసంపదలు నిచ్చిన సాగును గాపురమ్ములే। కుండిన సాగునేయితరులొద్దికలెన్నియొచెప్పఁబూనినన్। బండిల రెండుచక్రములుబాగుగనుండినబాటఁగానికా। కుండినబాటనేపాయములెంతగలాగినదానిమానినీ॥

౧౫. పురుషునిసన్నిధానమునఁ బొల్పుగనుండుటఁగాదెమాయ, తా। విరివిగలోకులందఱకివింతగఁగన్పడిబ్రహ్మకైనను। స్థిరముగఁగానరానిదయి చిక్కకయుండుటయేరికైన, నా। కరణిసకాంతయొప్పుతనకాంతునిసన్నిధినుండమానినీ॥

౧౬. మాయలమందులన్మగనిమంతనముం దనపైకిఁద్రిప్పుకో। సాయమటంచునెంచిపతిసౌఖ్యముసున్నగఁజేసివానిదౌ। యాయువుగ్రుంగఁజేయుదురయౌవనకాలములోనెఱుక్కఁగన్। దీయనిపల్కులన్ గలతఁదీర్చుమునీకవె మేలుమానినీ॥

౧౭. ఉన్నతభూధరస్థలులనుద్భవమైననదుల్ చెలంగుచున్ । దిన్నగవచ్చినాధుజలధింజొరఁగాకలతగ్గునెంచునే। యన్నువలట్లెయాత్మపతినగ్గువసేయకపుట్టినింటిసం। పన్నతయెంతయుండినను భర్తను జేరుటపాడిమానినీ॥

౧౮. వేకువనిద్రమేల్కొనుము వేగిరమింటింపనెల్లఁదీర్పుమా।సోఁకగనీకుమైలబరిశుద్ధిగనుంచుముపాత్రలన్నికం । జీఁకటిబోకమున్నెపతిశిస్తురవెల్ల

గ జెప్పి పొగ్డు పోనీక చవులొజనింపమదికింపగు పాకము సేయుమానినీ॥

౧౯. తొయ్యలి కెన్నడేని గ్రీకునితో సరిగౌరవమబ్బదుగాని వే । తెయ్యది లేదుగాన మగడెదశనుండిన నట్లుండుమీ । నెయ్యముతోడనుండ టది నేర్పుసుమీ ఘనపాంచి చూడగా । నయ్యదుపద్య మెంతొ తగ నమ్మకు గౌరవమంతె మానినీ॥

౨౦. పెనిమిటి సేవవాడనకుడెందమ్ము తామది సేవగించినన్ । దన సతిభాగ్యహీనయని తప్పకయాతడు సాటువాడలేన్ । బెనుకొనకట్టు లేతుదకుఁ బేరును పెంపును లేక చింతలన్ । మునుకుచునుండు జీవ్వరును మోసము జెందితమంత మానినీ॥

౨౧. పెనిమిటి చేయుచున్న పని పెండ్లము సేసెదనంచు ముందుగా । వినయముతోడ నొప్పుకొని వెనకను దానిగుణించి కీడు మే । ళ్ళను తెలియంగఁజేసి పతిలంపటమాని చి, యింటి కట్టుగాఁ । బనులను దిద్దుకోవలె, సెబాసని లోకము మెచ్చ మానినీ॥

౨౨. అనుజులు నన్నలుం జెలులు నాప్తులుదల్లియుఁ దండ్రియున్న వీ । రిని మదినమ్మి నీమగని ద్రిమ్మరివైవిడనాడఁగూడదా । పనిపరలోకముం దెలుపుచుండాడగు నైహికసౌఖ్యమందుచే । తనిగుడదాత్మసంతతియుఁ దథ్యము దీని నెఱుంగుమా॥

౨౩. పొంకము గాను నెన్నడుటఁ బుట్టెడు పాపటలోన పందుమన్ । గుంకుమ వెట్టినన్ బసవుకొల్లగబూసిన భర్త పైనిరా । తంకవు భక్తిలేక మెగతాళిని జేయుచు నెల్లవారునీ । వంక నెజూచి నూఁతి పలువంకలు దిప్పెదు వెన్క మానినీ॥

౨౪. పతిపరలోకముం జనఁగ భామిని దుస్థితి కోర్వలేక తా । మృతికయి సాహసించినను మేలు ఘటిల్లునె యాత్మహత్య వే । గతియగు గాని యోర్చుకొని కష్టములన్ బడియుండగొప్పజీ । వితముతొ బాగు బెంత నొక వేళ్ళిమ్మడి లోనిది గాదె మానినీ॥

—✻ శిశుపోషణ. ✻—

౨౫. మందిరమందము ముదఁబడిమండిసుతుల్ ప్రిశలుండిరేనియా । చందముఁజూడ డెందమునఁ జందనగంధికి మేరలేనియా । నందము ఘట్టుగాన యొకనాడును సందడి కోర్వజాలనే । నిందజి నెట్లు పెస్త్రనని యూడిగిలంబడఁబోకు మానినీ॥

౨౬. ఆడుదిబుట్టె వంశమునకం దురవహాయిది యేలనంచుఁ గా । పాడక

యుండఁగాఁదగదు పాపము, వారినిఁ బెంచకుండినన్ । బాడగు గాని లోకమిదికిఁ
బాగగు నేఘవినాడుఁ గాను పే । కూడదు కూడదన్న నోఁ కూడరు పుత్రులు గూ
డమానినీ॥

౨౭. వయసున నున్న దంపతులు వారని ప్రేమునఁ గూడియుండి వే। రయి
ముదిమిన్ జరింపమికి సబ్బ భవృందొగి సంతసరూపుఁ డన్ । దయ నుడిగూర్చి నామ
భవత్త్వములందలి ప్రేమ వల్లులన్ । నయమున బెంచు పిల్లలను నాగరికత్వము
తోడ మానినీ॥

౨౮. ఎడ్డెతనమ్ముఁ బోవిడిచి యేదు ముపిల్లల మోద కెప్పుడున్ । గొ
డ్డును బాదినట్లు సురుగొట్టు నసీకల శౌర్యమంతయున్ । బిడ్డల మీదఁ జూపకుము
భీని గుందుదు గోపలేకయీ । చెడ్డతనమ్ము మానువగఁ జెందక యుండెదు గా
క మానినీ॥

౨౯. ఆలుమగండు పాపలకు నాపద వచ్చిన వేళ యిల్లుగ। గ్గోలగ నేడు
వందగదు కూరిమి యెంతగ నున్న ధైర్యమున్। దూలగరాదు దూలిన నుదోచదు
బుద్ధి నుపాయమేమియున్। వాలిమి జెందికష్టములఁ దప్పకొనన్వలె గాక మానినీ॥

౩౦. చిన్నతనాన పిల్లలకుఁ జేతికిఁ గట్టలనిచ్చి మద్దుకై। నన్నొకపారి
కొట్టనిటు వాదను బంగరుకొండ యమ్మర । మ్మన్నను వారు పెద్దలయి యట్టి తలం
పుల చేతఁ జేతనే। మున్ను జంపసిద్ధముగ నుండెద రెందటి నైన మానినీ॥

౩౧. పసితనమందుఁ దప్పలను బాపలు చేయఁగఁ జూచి మద్దుచే। ము
సిముసినవ్వులకొనగుచు ముందలి బాధ లెటుంగకుండినన్ । దోసఁగులకాటపట్ట
గుచు దుఃఖసముద్రము నీదలేక తా। విసుఁగుచు నుండు జీవితము వ్రేగయి దోచును
నీకు మానినీ॥

౩౨. బొమ్మల పెండ్లి మాఁడిరిగఁ బుత్రులకున్ బసినాడె పెండ్లి వా । డె
మ్మని భర్తగోజు ముసునేర్పులు నేరని పిన్నకన్నెలన్। దెమ్మని వారిగొంతు కుఱికిఁ జేఁ
కువతోని డివియ్యమందినన్। బిమ్మటవచ్చునాపదలు బిడ్డలకే గద జూడమానినీ॥

౩౩. కన్నులువీడనట్టి పసికన్నెలగొంతులగోసి పెండ్లియం । చున్న ధ
నంబులాక్కపరియూడిచి బంధుజనంబుతో డప । ప్పన్నము మెక్కి తాఁ ట్టతుదక
ష్టలపాలయి కన్యసౌఖ్యమున్ । సున్నగఁ జేసి యాకవువ్వుఁ జుమ్మల నెట్లు భరిం
తొ మానినీ॥

౩౪. బిడ్డలఁగన్నతల్లిననిభీతిఁదొలంగిచరించితేనిసీ। చెడ్డదనంబెబిడ్డల
కుఁజిత్తమునందలవాటుగాదెయే । యడ్డములేకతల్లులగునావులుచేలనుమేయ
దూడలున్। గడ్డికిమాత్రమైచనునెగట్లనుమేయఁగనిల్చిమానినీ॥

౩౫. మీదులుగట్టిపిల్లలసమీపముననన్గనఁబెద్దఘూతముల్ । మాఁదిరి
గాగగూడిపలుమాఱుపిశాచములంచుఁబల్కినన్ । జీదరనొందిచిత్తమునజీవ
దొలంగిభయానబొత్తిగా। వేదుగునొందిబిడ్డలటువేదనఁగ్రుగ్గదరెంతొమానినీ॥

—* విద్యాలాభము. *—

౩౬. విద్యవివేకసాధనము విద్యయెచక్కఁదనమ్ముకాంతకున్ । విద్య
సుభూషణమ్ము వెయివేలవిధమ్ములఁబాడనీముగా। విద్యకులేదువేఱొకటివిద్యహ
రింపఁగరానిసొత్తునా। పద్యముపూర్తికైయిటులఁబల్కుటగాదునిజమ్ముమానినీ॥

౩౭. గద్యలుపద్యముల్చదివికావ్యరసామృతమానివానిలోఁ। జోద్య
ములన్నిటింగలయఁజూచిహితార్థములైనసంగతుల్। హృద్యముగాగ్రహించు
కొనియింతిసుఖంపడునిందునందుస । ద్వైద్యములెల్లనేరుపఁగవచ్చునువిద్యల
భింపమానినీ॥

౩౮. విల్చినవస్తుజాలములు, వెచ్చమువెట్టినవిత్తమింటిలో। నిచ్చినసొ
మ్ముఁ, జేబదులునెచ్చెలులుంగయికొన్నరొక్కమున్ । గొల్చినవారిజీతముల
కున్వ్యయమైనధనమ్మువ్రాసిప । ట్టుల్చుగువంగనేర్చినసుదోసమెనాయనుకా
సిమానినీ॥

౩౯. తెలియకమూఢురాండ్రయియువతీజనమెన్నఁడువిద్యనేర్చెనీ । కలి
యుగమందుపట్టిపలుఁగాకులుపుట్టెరిదేమిపాపమో। వలదనిరట్టుముష్ఫుడుపవారి
కిఁజంకుచువిద్యమానితే। నెఱుకలకోర్వలేకతనయింటనుజిచ్చిడుకొంటమానినీ॥

౪౦. శ్రమపడలేకవిద్యకయిచానలుకొందరుసానక్రిందిదీపముగతినుం
డుగానిపెఱవారికినెంతయుగానవచ్చునే।తమకీఁకవిద్యయేలనితప్పుగనెంతురు
గానియాత్మలోఁ। దమమునుబాపగన్జదువుదకన్సుబుద్ధియులేదుమానినీ॥

౪౧. సకలకలాకలాపనిధిశారదయాడుదిగాదెమైననా । పెకుఁబ్ర
ణమిల్లరేచదువుపెద్దలుపిన్నలుభక్తితోడఁ,బు। స్తకములువ్రాయుచోఁదొలుత
సన్నుతిఁజేయరెవాకలియ్యగా । సుకవులు,గానకాంతలకుఁజొక్కపువిద్దెమె
ముదుమానినీ॥

౪౨. వార్తలపత్రికల్జదువవచ్చును, నీతికథాప్రబంధముల్ । పూర్తిగ
జూచియర్థములబుద్ధినిజొన్పగవచ్చు, నిత్యస । ద్వర్తనమందుఁజిత్తములవాటయి
యుండగవచ్చు, విద్యచేఁ । గీతిఁయవచ్చుగానియుపకీర్తిఁభయమ్మదిలేదుమానినీ॥

౪౩. చదివినకొద్దిచిత్తమున సౌఖ్యముహెచ్చునుముందుముందు మే ।
లౌదవునుధర్మసూక్ష్మములనొప్పగగన్గొనవచ్చురచ్చలన్ । ముదుసలులైనకా
లమునముఖ్యమువిద్యయెపొద్దుపోకకై । యిదిమనకేలదీని గొడవేలనియేమర
బోకుమానినీ॥

౪౪. తీరికదైన వేళఁబిడ్డలనుబొద్దునుబుచ్చబోకువే । సారకసత్క
థనయసారమునాత్మకొలందిగ్రోలుచుసం । సారపయోధిదాటెడువిచారణసే
యుము, తుచ్ఛమైనయా । టీరసభోగమందుబహుప్రీతిగనుండకుభ్రాంతిమానినీ॥

౪౫. చెలువుగనీతిపద్యములఁజేకొనకత్తురవాచకమ్ముపం । తులకడనే
ర్చియుంచుకయుఁదూరుపుపద్మ్యరలేకనిక్కుచున్ । గులికిననేమిలాభముగుఁగోరిక
తోఁమతచేతికొద్దియు । ల్లలుకఁగఁబండుగానెమణియంతటనేమియులేకమానినీ॥

—* దురనత్యాగము. *—

౪౬. మూలలనుండువారలనుముంగిలులంబడఁజేయలేనిక । య్యాలకుఁ
గాలుదువ్వుచుభయమ్మెకయించుకలేకపెద్దద । య్యాలనుబోలియూరసనయ
మ్మునుద్రిమ్మరుచుంద్రుతామఁగ । య్యాళులు, వారిజోలికెప్డైననుబోవఁగరా
దుమానినీ॥

౪౭. చెనఁటులుగుంపులోపలనుజేరకు, నీవునుజెడ్డదానవౌ । దనిమదినెం
త్రుకాకులకు నాశ్రయమైనగాగ్రభాగమే । యునికిగఁగోయిలున్నదియున్నదిఁ
గాకమటంచునెంత్రుగా । చనకటులోకనిందలకుజంకుచునుండుటబాగుమానినీ॥

౪౮. కడవెడుపాలలోఁబడినకల్లొకబొట్టుపవిత్రమౌనెయా । కడ
వనుపాలనుంజెఱుపుగాకటులొక్కతయేదురాత్మురా । లడుగ్గిడెనేనిఁజంకక
ములొంగనలున్నప్రదేశమందుఁదాఁ । జెడినదిగాకవారలకుఁజేటొనరించును
గాదెమానినీ॥

—* అత్తగోడండ్రు. *—

౪౯. ఇలువిడనాడిపోయిపొరుగిండ్లకునత్తనుగూర్చినేరము ంగినవై
నఁగోడలొగిఁగంటికింబంబెడుసీళ్ళుగాగఁదా । వలవలనేడ్చుచుంబలుకవద్దుమ

జింతగనత్తగారులోఁ। జలమువహించిపీఁదనగ చాట్లానరించును దానమానినీ॥

౫౦. చిఱుతుక దాసవైజనని చెంగటనిచ్చకోలందిపోలుపొం। దెఱుఁగని
యట్లెయత్తకడనేమజేయుండఁగఁగూడదుఁడినఁ। బరువుగదోఁచియామెకటఁ
బుట్టెడుబుద్ధులువుట్టియారడఁ । బలిపిభరింపరానిపలు బాములఁజెట్టునుని
న్నుమానినీ॥

౫౧. ఊరకలేనిపోనిచెపునూహలఁజిత్తమునందుఁజేర్చిని । షాక్రరణ
వైరమూనిపదిగాసిఁజేయుచునత్తమామలఁ । వేరిమికై పెనంగుటదివెఱ్ఱి
యకానివిశేషలాభమా। పోరునన షస్థెయెవ్వుడుపొందికలాభముగాదెమానినీ॥

౫౨. సుదువకుమత్తచెడ్డదసినోచిననోవనుకొందుగాకకా । రడవు
లఁగాలముంగడపియయ్యాసురేంద్రునిచేతఁజకిక్రపె । కిక్రడుమలనొందిభూమి
సుతయింతకుమూలమునైకయత్తయే । గృహెనపిమూరెనేతసదువాపితనియెంచె
నుగాకమానినీ॥

౫౩. కడుపునఁగన్నబిడ్డవలెఁగాంచుముకోడలిఁగూర్మితోడనేఁ। గడిచి
నదాననంచుగడఁగాండ్లనుబెట్టకుమాపెకంటవ। త్రిషుకొనికాచురేయిబగలెం
తటియాపదవచ్చెనేని,సీ। వడిజెడిఁలేవలేనితజివంతలజెందగనీకమానినీ॥

౫౪. అత్తసదూలనాడినలతాంగియుభర్తనుచిట్టినట్టిదు। శ్చిత్తయు
బోవుపాపమునఁబోదునుప్రుచ్చిలుదాననేసకిం। చిత్తునెఱుఁగనంచుసభజెప్పె
నరుంధతివట్టుపెట్టినీ। యత్తను,భర్త,మాఱకుయథార్థసుమ్మిదినమ్ముమానినీ॥

౫౫. ఎకక్రమమచ్చరించినినునీకక్రటులుఁబడజేసియత్తగా । రుక్కిరి
బిక్కిరింబఱుపనోపఁగలేననిపీధికెక్కినీ। కకక్రసవెల్లజూపిపడిఁగంకకుముత్తమ
శాలవైశివే। స్త్రీనపేనుకైపడినిగోడజికమ్మననుండుమానినీ॥

౫౬. అడఁగిమడంగియత్తకడనాకులలోపలిపిండెరీతిగా । గమసుఁద
నమ్ముమానిపలుగాకులపోకలబోకముద్దుగా । నడచిననాడుబిడ్డలటనచ్చికమ
న్ననచేసిమైత్రితో। నుడుగకనిన్నుఁజుట్టుకొనియుందురుదండడిపేస్మిమానినీ॥

—❋ ఆరోగ్యము. ❋—

౫౭. పూవులతీవెలందరులఁబోషణసేయుముదొడ్డిలోపలఁ। చావులు
నిండియుండునుసదానయనంబులకింపుదోచెడిఁ। దేవునిపూజకేర్పడునుదివ్యత
రమ్మగుపూలువాంఛతో। జీవులమాడ్కి నెల్లపుడుసేమముతోడుతఁబెంచుమానినీ॥

౫౮. హృదయమునందుమార్దవము హెచ్చునుజెల్లకుదోహదమ్ముఁగన్ । బద్ధిలముతోడఁజేసిపసిబాలురభంగిని రేలుమాపులన్ । గుదురుగనీరుఁబోసితుదికొమ్మలకల్లులువెట్టితీవెలన్ । మృదువుగ బెంచుమీపుడమిమీఁదనుబారులుదీర్చి మానినీ॥

౫౯. చవిగలతిండిమేతినక సన్నగఁజిక్కిదినక్రమమ్ముగాఁ । దెవులు జనించె దయ్యములొ దేవతలో పగవారొ నాయెడన్ । దవిలిప్రయోగతంత్రములుతప్పకచేసిరటంచుసోదికై । తివురుచుఁబోకు మీ తెలివి తెచ్చుకొనెమ్మినొందుమానినీ॥

౬౦. కాయమువంచి యింటిపనికై శ్రమసేయుటతప్పుగాదు వా । లాయముతోడజేయఁ బనిలాఘవమైతన దేహసౌఖ్యమున్ । జేయును బిమ్మట న్నిదుర జెందగవచ్చును రాత్రులెల్లబల్ । హాయిగనుండురోగపరిహారము, భారముకాదుమానినీ॥

౬౧. వలువలుమాయనీకు చెలువమ్మదొలంగగ నీకుమేనియం । దలవడనీకుసోమరులయాగడపుంపనిపాటలెంతయున్ । దలఁపునబుట్టనీకు చెడుదారులకీడ్చుతలంపులెయ్యెడన్ । బిలిచినఁబోకుమీతులువఁ బేలతనంబుననమ్మిమానినీ॥

౬౨. పగలిటనిద్రచేతబహుభంగము రోగము చిత్తమాంద్యమౌ । దిగులుగనుండుమానసము, తిన్నగ రాతిరికన్నుమల్గదో । గగుఁబనులంటికిందనువునందలి సత్తువయించుకైనలే । కగుపడుదమ్మ గానపగలంతగనిద్దురఁబోకుమానినీ॥

౬౩. మలినవుఁబట్టువస్త్రములెమాటికిమాటికిఁగట్టియెప్పుడున్ । జలములముంచకెంతయును జాగ్రతతోఁబదివత్సరంబులున్ । నిలుకడతోడనుంచి యదినేటగుశుద్ధియటంచుచెప్పెదర్ । వలువలుమాయగామడియపష్ట్యముమాయదశెట్లుమానినీ॥

౬౪. వేకటివైప్రయాణములవేడ్కలనొందకు మందుచేతపు । ర్వ్యాకులమానుగర్భమునకాపదవచ్చును దేహశక్తియేలేక । వడంకునంగములులీలగసద్మవనీస్థలంబులన్ । రాకలఁపోకలన్ మనమురింజిలనుండుటమేలుమానినీ॥

—* వివిధాంశములు. *—

౬౫. సిరిగలకాపురంబెటులజేసిసఁజేయఁగవచ్చుబీదకా । పురమువ

హించియోర్చితనపుత్రులు భర్తయుసంతసింపసం। సరణమాసేయఁగావలదె సత్యపుఁబోవదొలంగకుండఁగా । వరసతులైనవారికిదివాసియెగాదెకరంబు మానినీ॥

౬౬. కలిమియులేమియుంకటిటిఁగఁగాంచుముతృప్తిని జెందినిత్యమున్। సులభముసుమ్మియిట్టిపనిచూడఁగనాశయెలేనికూటికా । కలియునులేదటన్న చిరకాలపుసౌఖ్యతనీధరిత్రిలో । పలనువచింపగావినవెపొ్ిథిగమానవులెల్ల మానినీ॥

౬౭. తొడవులకాసమానుసరిపోంతులలోఁగదుజెదరాలనం। చుడు కడువారిగాంచి మదినొర్వమిచేఁగలహింపబోకుమీ। నడవడిమంచిదేనియదెనా డెపుసొమ్మునిజమ్మునమ్మదుం । దుడుకులమానినీమగనితోసుఖముండుముపేర్మిమానినీ॥

౬౮. ఎరువుగఁదెచ్చిసొమ్ములు వెల్లధరించినసేమిభాగ్యమా । పిటి గినఁబోయినంబిదపవేయిమడుంగులనిచ్చుకోవలెన్। దొరికిననెంతయుండ్రదియెదొడ్డదియందురుపోయెనేనిని। పరువునుజూడకెంతయునబల్కుదురవ్వలుహెచ్చిమానినీ॥

౬౯. కాసులదండ కంటె చిరుగజ్జెలపట్టెడ బావిలీజతల్। పూసల పేరులిట్టిపలుభూషణముల్ ధరియించితీర్థమున్ । ఋసినతంగెడుంటలెను బోకుముబూడిదెబూసిశుష్కసం । న్యాసినిఁజేసితసరుగులయాతనపెట్టుదు [illegible]నినీ॥

[illegible] భిక్షరింబఋపనోష్టగులోనివస్తువులగింజలనమ్మిపతిన్మొటంగిబల్ । సాహస రాలవైతివే। [illegible]లిదుకాణముఁజేర్చిసొమ్ముకై మోహితురాలవై పసిఁడి [illegible]లోగరగంగనిచ్చినన్ । లోహముకల్తిగాజిటుకలోనహరించునువాఁడుమానినీ॥

౭౧. పడఁగలపొట్లుభర్తపడి పొఁడియుఁబంటయునింటిలోపలన్। విడువకయుండజేయనపివిక్రయపెట్టుచుఁగాంతచాటుగా। విడిముడిసేకరించి నను వెట్టితనంబదిమేమిలాభమౌఁ జెడుగఁగాపురమ్మునకు సేమముగాదదినెంచుమానినీ॥

౭౨. అటిమటియిల్లుదోచితెగనమ్ముకువస్తువులూచముట్టంగాఁ। బురి

కొనియున్నకాపురముపోడిమిమేచెడిపోవునంతటన్ । దిటియుచుభూమినెల్ల
మెడఁదిండికిలేకకుటుంబమంతయున్। విటియునుబ్రాణమానములువీడును దే
హమునుండిమానినీ॥

౨౩. మూఁతులునాకికొంచాగినమూఁకలు మూఁకలుగూడివింత గా।
నూతులయొద్దఁజేరితమనోటికొలందినిలాఁతివారిపై । రోతలుచెప్పికొందురధి
రోఁతసుమీవినిరేనివారలున్ । జాతరజాతరౌనుతుదిఁ జౌకదనంబుఘటించు
మానినీ॥

౨౪. కానరులోకులెల్లనయుగారవుఁబలుకులలోనియర్థమున్। నేనె
యెఱుంగుదున్బహుగనేర్తునుమోసముసేయుమాటలన్। నేనెఱజాణనంచు
మదినిప్పరపాటొలయజ్ఞనంబులన్ । మాన్పనువడంగఁజేసియవమానమొనర్ప
గరాదుమానినీ॥

౨౫. కలిగినదాననంచుఁగడుగర్వముతోడుతనుండరాదునీ। చెలిమిని
గోరరెవ్వగును జిన్నదనంబగునంచుబంధువుల్ । దలఁకుచునంతటంతటనెతా
రుదొలంగెదరప్తవారలన్ । మెలకువతోడనీసరిగమేకొనియుండుట యొప్పు
మానినీ॥

౨౬. పలుకులలోననెప్పుడును బాటిలనీకువసత్యమెంతయున్। కుల
ముయశస్సువిత్తమునుగోల్పడనీకమెలంగుమెయ్యెడన్ । దలపకుమన్యదోషము
లఁదల్పుముదేవునినామమెప్పుడున్ । గొలలుదొలంగుముక్తియగుఁగోరికలెల్ల
నువీడుమానినీ॥

౨౭. మనసొకదారినుండగనుమాటలువేఱొకత్రోవఁబలుకఁగన్।బను
లొకచాయఁజేయుఁగను చాడిగనెంచరుగాపతివ్రతల్ । ఛనఁటులుకొందఱివ్వి
ధవుఁజేతఘనంబనిమెచ్చుకొందుర । ర్వనితలవాడలందిరుగవద్దుసుమీమెప్పుడై
నమానినీ॥

౨౮. పరులకునెల్లఁజక్కటులబాగుగదిద్దగనేర్చియేమిః తాఁదారఁ
కొనిమేలిచెయ్యులను దోచినభంగినిజేయుకుండినన్। వరుసనెఱుంగలేనిగారు
వంకలువల్కవెపంజరంబునన్ । గొంతయెకానివానికదికొంతైనప్పలమానె
మానినీ॥

౨౯. తనసుగుణంబుమెచ్చుకొని తానెదనుబ్బుటనీతిగాదుసజ్జనులగు

వారుగాంచినదిసంతసిలన్గదనీతి, యెట్టులన్ననుముకురంబునన్నొసటినాణె
ముగన్పడుగాకయేరికిన్। గననగునేతమంతటనెగాదిగజూచినసౌరుమానినీ॥

౮౦. సునిశితమైనబుద్ధిఁగొనిచూడవలెన్ దనలోనితప్పులన్ । దనవగు
లోపముల్ మఱచితానొకతీర్పరియైనఁజెల్లనేరనిపని, యిఁటగెల్చెగదరచ్చనుగె
ల్చుటయన్నసామెతన్। వినవెసతీమణుల్ భువినివేమరుచెప్పకొనఁగమానినీ॥

౮౧. పకపకనవ్వరాదమితభాషిణివైయలివేణియేతో। వెకిలితనం
బుఁగోడిగముబియ్యపురాండ్రకునైనఁగూడదొ । కొక్కెకతఱివారిడెందములగు
మ్మలికమ్మఁగఁబోచెనేసిఁగ । ల్తకఁబనిగానిసుంతయునలాభమె నవ్వులచేత
మానినీ॥

౮౨. తిట్టకుమమ్మసేవకులఁదిప్పలువెట్టకుమాటిమాటికిన్। రట్టులపా
లుచేయకికరాకొరులైనభయానబెట్టుగాఁ । బట్టుకరమ్మువారలనుబాపితివే
నిపరాభవమ్మునన్। బొట్టనవ్రేలిసున్నమునబోరగిలఁబడుసంభ్రమమానినీ॥

౮౩. పూజ్యులువచ్చిరేనితనపుణ్యలతల్ఫలియింపదివ్యసా । మ్రాజ్య
మువచ్చెనంచాగినిరాజసమేదిమగండుమెచ్చగా । భోజ్యములైనవస్తువులఁబొ
ల్పుగసిద్ధముచేసిపాపభైషజ్యమటంచువారికడఁజక్కఁగఁదత్వమెఱుంగుమానినీ॥

౮౪. నూఱులుదూఱినన్ బరులునోరువెదల్పకయుండఁగావలెన్।వీటి
డివైయెదిర్చినడివీధులలోపలనంగలార్చుచున్। బోరగరాదుడెందమునపొల్పు
గశాంతివహించిగుట్టుగా। జేరుమునీదుమంగిరముచిందులు ద్రొక్కఁగకుమట్టె
మానినీ॥

౮౫. కినుకమనమ్మునన్దగులగీడునుమేలునెఱుంగలేరుగా। దనకహి
తుల్వచించుపరమార్థముముఖ్యముగావినన్వలెన్। మనకొరులూదిచెప్పగల
మాటలులేవనియెంచిమంటిదైనను తనయెద్దుగెల్చెనను నవ్వులమాటకు కాదు
మానినీ॥

౮౬. కోపముసున్నఁజేయు తెగఁగోయుములోభము నీసుహాళ్ళి
గాఁ। బాపుము మోహముందొలచు పారగఁజేయుముమత్సరమ్ము చింతా
పరితాపమార్పుమెద దగ్ధముసేయుముగర్వమాత్మలో। నూ్రిసడగించుకామ
మునునూరయినంజెముగాకమానినీ॥

౮౭. గండ్రతనంబుచే సవతిఁగాసిలఁజేయకు మీసుచేతనే । రాండ్ర

నుబోరఁబోకు కనులారఁగాంచుమువారి నీదుకో । డఁద్రను లేనిపోనిజగడా లూనరించిసహింపరానిదౌ।తింద్రముసూపకమ్మగడిఁ జేరినదాననటంచుమానినీ॥

౮౮. అదవగనొడ్లయిండ్లకడ నక్కరకైగొనివచ్చునస్తువుల్ । పదిలముతోడవాడుకొని పల్మఱుత్రిప్పకవారికొయ్యనన్ । ముదము జనింపనిచ్చుటది ముద్దుగనుండునుమీఁదవారలే। యెదురుగవచ్చికావలయునేనివదార్థములిత్తురీ మానినీ॥

౮౯. సోయఁగమెంతయున్నదిచూడరుపెద్దలునీతియుండినన్। ధీయుతురాలుసాధ్వి, కులదీపకురాలుబళీపరాత్పరుండాయువునిచ్చికావలసినంతటి సంపదనిచ్చిహాయిగా । నీయమబోచుగాకనినుతింతురుదేవునిగూర్చి మానినీ॥

౯౦. ఎందరొనన్నుమెచ్చుకొనిరేపనికేనియునుప్పులేకము। ప్పందుము తాగుదాననని ఘోఢగజెప్పకొనంగనవ్వరా । చందమువిన్నవారదియసత్యముగాఁగనుపింపదంభమం। చంటురుతన్నుదానుఁగొనియాడుటయుక్తముగాదుమానినీ॥

౯౧. చెఱువునసీరమెంతగనుజేరినసీరముమీఁదతామరా।కురువుఁదేలియుండునటులుండునుసంపదలెన్నివచ్చినన్।దఱుగకయాశ, గానదిదగ్ధముసేయుముతృప్తిజెంది పేదటికముబోవునంతటనుధన్యతనొందగవచ్చుమానినీ॥

౯౨. నిక్కపునీతిమార్గముననిల్చినయెందటివైననోర్తుతాఁ । జక్కని శక్తిమైనదుపసాగునుభారములేకవెంటనే । నెక్కొనియున్నదారిపయినిల్చినబండ్లనులాగికొంచునే । ప్రక్కకుదొల్గనీకపొఁగబండివడింజనదోటుమానినీ॥

౯౩. వెకసమైనపల్కులనువేశ్యలకైవడిఁబల్కరాదునేఁ। జక్కని దాననంచునెకసక్కెములాడకుఁదోడివారలన్।మిక్కిలిభాగ్యముండిననుమిట్టుపడందగదెచ్చిబీదపై। నక్కటికమ్ముదాల్పుమదియర్మ్యత యెందునునీకుమానినీ॥

౯౪. కన్నులకద్భుతమ్ముగనుగన్పడు వనమందునందముల్। సున్నగనుండు గానిపొడసూపునెవార్ధకమందునెట్లన బున్నమనాడుచంద్రునకుఁ బూర్ణకళల్విలసిల్లుగానియా । వన్నెయుమా టికొకవంతయునంగలదోటుమానినీ॥

౯౫. చిడిముడిఁజెందికాపురముచిందర దరచేసికన్నొచుల్। ముడివడఁజంకఁబిడ్డలనుమొత్తుచునత్తనునోటికొద్దితా। విడివడితిట్టసాగిననువిస్మ

యమందుచు ముకురమీఁద ద్రేలిడుకొని జెప్పికొందు రిది యెక్కడియాడుదియం
దు మానినీ॥

౯౬. వల్లభుఁడింట లేనితఱి వన్నెలచీరెలుఁ గట్టి పూలుధ । మ్మిల్లమునం దుఁగూర్చుకొని మెల్లఁగ వచ్చి బజారువాకిటన్ । జల్లని గాలికై తిరుగ సాగిన నల్లరి దానవంచు నీ యుల్లము గానలేక చెడునూహలు సేయుదు రట్టె మానినీ॥

౯౭. పుట్టినయింటికిన్ బిదప బోయినయింటికి మంచిపేరు రాఁ । గట్టిగ బూని చిత్తమున గష్టమనాక మెలంగి తేసిఁ దోఁ బుట్టినవారు । చుట్టములు బొంగుచునుండెద రట్లు కానిచోఁ । బుట్టుచు బుట్టు పాముపలెఁ బుట్టిన గిట్టిన నేమి మానినీ॥

౯౮. చేయకు నింద్యమైనపని చెప్పకు కొండెము లాఁతివారిపైఁ । ద్రోయకు నీదు తప్పులను దూలగ నాడకు మెట్టివారలన్ । రోయుచు నిన్ను వారు పలు రోఁతలు వెట్టుదు రెల్లకాలమున్ । లోఁచును మాయ శక్యమగు లోకము మాయదరంబె మానినీ॥

౯౯. వీడెము పుక్కిటన్ మెదపి వింతగ వాతెరఁ జూచికొంచు ద్రే । లాడగ జేసి పిన్నెలుల నచ్చెరువందగ జూచువారు పూ । బోడులు వీధులందిరుగఁ బోవుట హీనము హాసి వీఁదటన్ । మాడును గాన నిందలను మోయకు మందముగాదు మానినీ॥

౧౦౦. స్వాదయినన్ మృజంత జవసత్వము లిచ్చిన జ్ఞాన మెచ్చినన్ । వీఁదటఁ దిన్నగా నడువ నేరదు మత్తిలి బుద్ధి, మద్యమాం । సాదుల ముట్టబోకు, వృథ హాస్తి మదించిన కొద్ది పిచ్చిరై । యేదియు గానకట్టె పరుగెత్తును దోవను దప్పి మానినీ॥

౧౦౧. ఈఁరితమై చెలంగు పదునెన్మిదినూరుల తొంబదింటిపై । నారవ యేట హూణశకమందున శ్రీజననీతిబోధినిన్ । వారక పుణ్యభూవిజయవాటికనుండెడి కామశాస్త్రియ । న్వాబుఁడొనర్చె స్త్రీలు పసుపాట్లను జూడఁగలేక మానినీ॥

మానినీశతకము - సంపూర్ణము.

# శ్రీ తెలుగు జనానా పత్రిక.

ఇది తెలుగు దేశపుస్త్రీల విద్యాస్వాతంత్ర్యముల విషయమై ప్రచురింపబడు మాసపత్రిక. (౧౬ పుటలుగలది.)

సంవత్సరపు చందా ఒకరూపాయిమాత్రమే.

విడిపత్రిక ౧కి రూ ౦—౧—౬ లు.

వలయువారు ఏతత్పత్రికాధిపతియగు రాయసం వెంకటశివుడు. బి.యే. గారికి బెజవాడ ముందుగ సొమ్ముపంపి తెప్పించుకొనవచ్చును.

# గృహనిర్వాహకత్వము.

---

ఇది స్త్రీలకును, గృహయజమానులకును, పాఠశాలలలోని బాలికలకును మిక్కిలి యుపయుక్తమగు నటుల నూతనముగ రచింపబడిన గ్రంథము. ఇదివరకీ విషయమున వ్రాయబడిన గ్రంథములు లేనేలేవు. ౧౦౦ పుటలు [illegible] యుండును. వెల అరుఅణాలు మాత్రమే అంచెకూలితో ౭ అణా. [illegible] వలయువారు [illegible] పత్రికాధిపతిగారికి, బెజవాడ, ముందుగ సొమ్ము పంపి [illegible]ంచుకొన వచ్చును.

13722